## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.08.04.2019.**

## ఎన్నికల విధులలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు/ఎన్.సి.సి కాండేట్స్ చేయవలసిన మరియు చేయకూడని పనులపై అవగాహనా కార్యక్రమం

2019-సాధారణ ఎన్నికల నేపథ్యంలో విజయవాడ నగరంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు తీసుకోవలసిన చర్యలపై ది.08.04.2019న " ఏ " కన్వెక్షన్ సెంటర్‌లో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు/ఎన్.సి.సి కాండేట్స్ చేయవలసిన మరియు చేయకూడని పనులపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్, కృష్ణాజిల్లా సబ్ కలెక్టర్ శ్రీమతి కృతికా సుక్లా ఐఎఎస్ గార్లు ముఖ్య అతిధులుగా విచ్చేసి ఎన్.ఎస్.ఎస్ మరియు ఎన్.సి.సి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా కమీషనర్ గారు మరియు సబ్ కలెక్టర్ గారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియ ఒక భాగంగా అన్ని వర్గాల వారు రాజ్యాంగ బద్దంగా సార్వత్రిక ఎన్నికలు పార్లమెంట్ మరియు అసెంబ్లి స్థానలకు జరగనున్నాయని ది.11.04.2019న జరగబోయె సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నగరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అలాగే ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా, పూర్తి స్వేచ్చగా వినియోగించుకునేందుకు పోలింగ్ బూతుల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎక్కువ మొత్తంలో పోలీస్ భలగాలను, కేంద్ర భలగాలను వారితోపాటుగా రిటైర్ పోలీస్‌లను, ఎక్స్-సర్వీస్ మెన్‌లను మరియు విజయవాడ నగరంలోని 14 కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు/ఎన్.సి.సి కాండేట్స్ 1000 మందికి పైగా స్పెషల్ పోలీస్ ఆఫీసర్స్‌గా ఎన్నికల విధులలో ఉపయోగిస్తున్నట్లు, పోలింగ్ బూత్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు/ఎన్.సి.సి కాండేట్స్ చాలా భాధ్యతగా వ్యవహరిచాలని, క్యూలైన్‌లను పాటించాలని బూతుల వద్ద మహిళలకు మరియు పురుషులకు రెండు క్యూలైన్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఓటు వేకుటకు వచ్చు ఓటర్లకు ఎండ నుండి రక్షణకు తగు చర్యలు తీసుకోవడం జరిగిందని, పోలీస్ కేంద్రం వద్ద ఎలాంటి అసాంఘిక కార్య కలాపలు జరిగిన వెంటను ప్రిసైడింగ్ అధికారులకు సమాచారం ఇవ్వాలని, మహిళలు, వృద్దులు, వికలాంగులతో మర్యాద ఉండి, బూతుల వద్ద రాజకీయ పార్టీల వారు ప్రలోభాలు పెడుతున్న వారిని గుర్తించి పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని రెండు రోజులు పాటు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు/ఎన్.సి.సి కాండేట్స్ న్విహించు డ్యూటీకి ఫీడింగ్ రూ.1100 ఇవ్వనున్నట్లు, స్పెషల్ పోలీస్ ఆఫీసర్స్‌గా డ్యూటీ చేస్తున్న విద్యార్థులకు పోలీసు వారితోపాటు భోజనం ఏర్పాటు చేయనున్నట్లు, వీరికి ఐ.డి కార్డు, క్యాప్ మరియు ఎరుపు రంగు గుడ్డతో తయారు చేసిని చేతి బ్యాడ్జిని ఇవ్వనున్నట్లు చెప్పినారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ నగర క్రైమ్ డిసిపి శ్రీమతి రాజకుమారి ఐపిఎస్, లా & ఆర్డర్-1 డిసిపి శ్రీ వెంకట అప్పల నాయుడు ఐపిఎస్, లా & ఆర్డర్-2 డిసిపి శ్రీ వి.హర్షవర్ధన రాజు, అడ్మిన్ డిసిపి శ్రీ డి.కోటేశ్వరరావు, కృష్ణాజిల్లా ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ శ్రీ వినయ్ కుమార్, ఎస్.ఆర్.ఆర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ వెలగా జోషీ మరియు 14 కళాశాలల ఉపాధ్యాయులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు/ఎన్.సి.సి కాండేట్స్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --